విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

ఆదివారం 17 ఆగస్టు 2025 8 పేజీలు

ముగిసిన బస్సు యాత్ర

- సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి
- 22 నుంచి ఒంగోలులో కళా ఉత్సవాలు
- 15 రోజుల పాటు ప్రచార జాత నిర్వహించిన ప్రజానాట్యమండలి కళాకారులు
- కళాకారులకు అభినందనలు, సత్కారం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో 15 రోజుల పాటు నిర్వహించిన ప్రచార జాత శనివారం సాయంత్రం ముగిసింది. చివరిరోజైన జాతాను ఒంగోలులోని స్థానిక అద్దంకి బస్టాండ్ వద్ద ముగించారు. ఈ సందర్భంగా ప్రజా నాట్య మండలి కళాకారులు ఆలపించిన చైతన్య విప్లవ గేయాలు అందరినీ ఆకట్టుకున్నాయి. 15 రోజుల పాటు ఒంగోలులో ప్రారంభమైన ప్రచారజాత ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని మండలాలను కలుపుకుంటూ 15 రోజుల పాటు విస్తృతంగా కళారూపాలు ప్రదర్శించారు. ఈ టీంలో రాష్ట్ర నలుమూలల నుంచి అనేక మంది ప్రజా నాట్య మండలి కళాకారులు బృందంగా ఏర్పడి జాతాను నిర్వహించారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఒంగోలు గడ్డపై మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న సీపీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ ఈ ప్రచార జాతాను ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నం పెంచలయ్య, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఆర్ రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఎస్ గురవప్ప, ఎస్కె నజీర్, రాష్ట్ర నాయకురాలు అనంతలక్ష్మి బృందాన్ని ముందుండి నడిపించారు. 15 రోజుల పాటు జరిగిన ఈ బస్సు యాత్ర శనివారం సాయంత్రం ఒంగోలులో ముగించారు. ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొత్తకోట వెంకటేశ్వర్లు కళాకారులకు దుశ్శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విరామం లేకుండా 15 రోజుల పాటు ప్రచార కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అందులో మహిళా కళాకారిణీలు 15 రోజుల పాటు ఇంటిని వదిలి ప్రజా చైతన్య యాత్రలో పాల్గొని వారు పాడిన విప్లవగేయాలు అందరినీ ఆకట్టుకున్నాయని ప్రత్యేకంగా వారికి అభినందనలు తెలిపారు. ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శులు నాజర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కార్మిక కర్షక పేద వర్గాల కోసం ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ 100వ సంవత్సరం వేడుకలు జరుపుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు. వంద సంవత్సరాల చరిత్రలో పలు పోరాటాలు, త్యాగాలు చేసిన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు ఒంగోలులో నిర్వహించడం వాటిని జయప్రదం చేయాలని కోరుతూ ప్రజా నాట్యమండలి కళాకారులు ప్రచార జాత నిర్వహించడం గొప్ప విశేషమని అన్నారు. ఈ నెల 20వ తేది నుంచి 25వ తేదీ వరకు రాష్ట్ర మహాసభలు ఒంగోలులో జరుగుతున్న నేపథ్యంలో 20,21న ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో ఒంగోలులో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నాటక ప్రదర్శనలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమాలకు మాజీ ప్రజానాట్యమండలి 2లో

రైతుల సంక్షేమం,అభివృద్ధికి పెద్దపీట

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర-దర్శి : రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. అన్నదాత సుఖీభవ, సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ ట్రాక్టర్ ల ర్యాలీలో శనివారం లక్ష్మీ పాల్గొని ప్రసంగించారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని రైతులకు అందజేసి వారిలో ఆనందాన్ని కలిగించిన మన కూటమి ప్రభుత్వానికి జేజేలు పలుకుతూ మనం ఈ ర్యాలీ జరుపుకుంటున్నామని ఆమె వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూరైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని నమ్మిన మన ప్రియతమ ముఖ్యమంత్రివ నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చం నాయుడు లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ కేంద్రం ఇచ్చే ప్రధాని భీమా పథకంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా జోడించి ఏడాదికి 20 వేల రూపాయలు రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఎన్నికల హామీలలో సూపర్ సిక్స్ పథకాలలో ఒక పథకంగా హామీ ఇవ్వడం జరిగిందిఅన్నారు. ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలు చేసే మన కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని మన దర్శి లో, తూర్పు వీరాయపాలెంలో, రైతుల మధ్యలో పచ్చని పంట పొలాలలో ఎలాంటి ఆర్భాటం లేకుండా ఈ పథకాన్ని రైతులకు అంకితం చేశారు, ఇక్కడ నుండే రాష్ట్రవ్యాప్తంగా రైతులకు నిధులు విడుదల చేశారని. మన దర్శి నియోజకవర్గంలో కూడా 45 వేల మందికి రెండున్నర కోట్ల రూపాయలు రైతుబంధు పథకం తొలి విడత ఒక్కొక్కరికి 7000 చొప్పున నిధులు విడుదలయ్యాడం జరిగిందాని పేర్కొన్నారు. 2లో

ఆకట్టుకుంటున్న బుక్ ఫెస్టివల్

విశాలాంధ్ర-ఒంగోలు : విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ మరియు గ్రంథాలయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న 3వ ఒంగోలు పుస్తక మహోత్సవం రెండో రోజు కార్యక్రమాలు వైవిధ్యభరితంగా జరిగాయి.

పిల్లల కోసం ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ వర్క్‌షాప్:-

మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పిల్లల కోసం ప్రత్యేకంగా ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ వర్క్‌షాప్ నిర్వహించారు. నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్క్‌షాప్‌లో 40 మంది పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సి.ఎ. ప్రసాద్ మరియు సంగెం అనిల రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించి పిల్లలకు కళలు మరియు చేతిపనులలో మెళకువలు నేర్పించారు.

జన విజ్ఞాన వేదిక పుస్తకాల ఆవిష్కరణ:-

సాయంత్రం 6 గంటలకు జన విజ్ఞాన వేదిక ప్రచురించిన రెండు పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. "చరిత్ర గమనంలో సైన్స్" (డా. గేయానంద్ రచన), "ప్రజా సైన్స్ ఉద్యమం" (మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం రచన) పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు ఎ.వి. పుల్లారావు (మంగమ్మ కళాశాల విశ్రాంత ప్రాచార్యులు), రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డా. దార్ల బుజ్జిబాబు, సి. హెచ్. జయప్రకాశ్, జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు యు. భాస్కర్, 2లో

కోలాహలంగా ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం

విశాలాంధ్ర - సింగరాయకొండ : కూటమి ప్రభుత్వం పటిస్తాత్మకంగా చేపట్టిన కొండపి ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం సింగరాయకొండ మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు భారీ ర్యాలీతో మార్కెట్ యార్డ్ చైర్మన్ కర్ణ కోటిరెడ్డి సతీమణి తిరుపతమ్మ ప్రమాణస్వీకార మహోత్సవం రాష్ట్ర మారి టైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య ఆధ్వర్యంలో శనివారం 2లో

డ్రోన్ టెక్నాలజీతో

సముద్రతీర ప్రాంతం పర్యవేక్షణ

మత్స్యశాఖ కమిషనర్ రమా శంకర్ నాయక్

విశాలాంధ్ర - నిజాంపట్నం : డ్రోన్ టెక్నాలజీని వినియోగించి సముద్రతీర ప్రాంతాన్ని పర్యవేక్షిస్తున్నట్లు రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ రమా శంకర్ నాయక్ అన్నారు.శనివారం నిజాంపట్నం హార్బర్‌ను అయన సందర్శించారు.తొలత ఆయనకు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ,బోటు యూనియన్ ప్రతినిధులు,మత్స్య శాఖ అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సముద్రతీర ప్రాంతాన్ని డ్రోన్ టెక్నాలజీతో పర్యవేక్షిస్తున్న ఐడియా ఫోర్గి కంపెనీ వారు నిజాంపట్నం హార్బర్ లో నిర్వహిస్తున్న డెమో కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని సముద్ర తీర ప్రాంతాలను డ్రోన్ టెక్నాలజీని 2లో

ముగిసిన బస్ యాత్ర ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

కళాకారులు వందేమాతరం శ్రీనివాస్, గోరంట్ల వెంకన్న తదితరులు హాజరవుతారని తెలిపారు. 15 రోజుల పాటు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు జె నాగరాజు, ఎస్కె నజీర్, అనంతలక్ష్మి, సత్య, డప్పు శ్రీను, డప్పు బద్రి, లాలు, లక్ష్మీదుర్గా, తిరుమలేశ్వరి, తేజ తదితర గాయకులకు దుశ్శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్ రామకృష్ణ సభా కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు సాయికుమార్, నాగభూషణం, సుబ్బు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు విజయ, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న బుక్ ఫెస్టివల్



మరియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు. వెంకటరావు, జి. శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వందమంది కవులతో కవి సమ్మేళనం:-

రాత్రి 7 గంటలకు "వందమంది కవులతో కవి సమ్మేళనం" ఆద్యంతం అలరించింది. పొన్నూరు వెంకట శ్రీనివాస్ మరియు చంద్ర నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కవి సమ్మేళ నానికి ముఖ్య అతిథిగా మాజీ కలెక్టర్ ఎ.ఎం.డి. ఇంతియాజ్ (ఐఎఎస్) మరియు గౌరవ అతిథిగా ప్రకాశం జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సరియా (ఐఎఎస్) హాజరయ్యారు. కవులు తమ తమ కవిత్వాలను వినిపించి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు.

నేటి కార్యక్రమాలు :-

రేపు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు నేషనల్ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలకు క్రియేటివ్ రైటింగ్ వర్క్‌షాప్ జరుగుతుంది. దీనికి మంజులూరి కృష్ణకుమారి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరిస్తారు. సాయంత్రం 6 గంటలకు ఎన్.బి.టి. పుస్తకాల ఆవిష్కరణ ఉంటుంది. రాత్రి 7 గంటలకు ప్రముఖులు తమను ప్రభావితం చేసిన పుస్తకాల గురించి మాట్లాడతారు.

కోలాహలంగా ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం

ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు డా డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రామనారాయణ రెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, యం యం కొండయ్య, బి.ఎన్ విజయకుమార్, కందుల నారాయణ రెడ్డి, ముత్తముల అశోక్ రెడ్డి, ఉగ్ర నరసింహ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ లు బీద రవిచంద్ర, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, దర్శి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి, యర్రగొండపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు నుకసాని బాలాజీ, వివిధ చైర్మన్ లు దామచర్ల సత్య ,కామేపల్లి సీతారామయ్యా , షేక్ రియాజ్ , లంక దినకర్ పాల్గొని శనివారం సాయంత్రం 5 గంటలకు పాకాల రోడ్ నుంచి సింగరాయకొండ హైస్కూల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం సింగరాయకొండ ప్రభుత్వ హై స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రమాణస్వీకారోత్సవ ఘనంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ అభివృద్ధికి పెద్దపీట వేసిందని, సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదలకు బంగారు భవిష్యత్తు పి4 లాంటి అనేక సంక్షేమ పథకాలతో కూటమి ప్రభుత్వం ముందుకు దూసుకుపోతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమానికి కొండపి నియోజకవర్గం లోని అన్ని మండలాల నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, ప్రజల పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం,అభివృద్ధికి పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)

రైతులకు ఎంతో సంతోషకరమైన పండుగ రోజు, ఈ పండుగ ప్రతి ఒక్కరికి తెలియాలని మన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ గా ఎలా అమలు చేస్తుందో ప్రజలందరూ తెలుసుకునే కార్యక్రమమే ఈ సుఖీభవ ట్రాక్టర్ల ర్యాలీ కార్యక్రమం అని ఆమె వివరించారు. పాలకులకు మంచి చేయాలన్న సంకల్పంతో, చేస్తున్న పాలనకు వరుణ దేవుడు కరుణించి సకాలంలో వర్షాలు కురిపించాడు, డ్యాములన్ని నీటితో నిండిపోయాయి, ఏడాది ఖరీఫ్ సీజన్ త్వరగా ప్రారంభమైందని. రైతులుకు ఎంతో మేలు చేసే ఈ ఏడాది, వ్యవసాయం రైతులకు లాభసాటిగా ఉంటుందని ఆ దేవున్ని కోరుకుంటూ మనసారా మంచి జరగాలని ఆశిద్దాంఅన్నారు. రైతుల కోసం, రైతుల అభ్యున్నతి కోసం అధునాతన యంత్ర పరికరాలతో డ్రోన్ ల ద్వారా పొలాలకు మందులు పిచికారి చేసే యంత్రాలను సరఫరా చేశారు. ఎరువులు, పురుగు మందులు విత్తనాల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మనది రైతు ప్రభుత్వం, రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలను మనం చూసాం.అదేవిధంగా ప్రకాశం జిల్లాలో ఎంతో కాలంగా ఎదురుచూస్తూ గత వైసిపి నిర్లక్ష్యంగా వదిలేసిన వెలిగొండ ప్రాజెక్టు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వెలిగొండ వస్తే దర్శి నియోజకవర్గంలో దొనకొండ, కురిచేడు మండలాలు తాగునీటికి ఇబ్బంది లేకుండా ఉండే పరిస్థితి ఉంది. ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు మన కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడం మనకెంతో ఆనందకరమైన విషయం. ఈ సందర్భంగా మన ముఖ్యమంత్రి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గత ఐదేళ్ళ సాగర్ కాలవలను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. మన కూటమి ప్రభుత్వాలు అధికారంలోకి రాగానే దాదాపు కోటి రూపాయలతో కాలువల మరమ్మత్తులు చేపట్టారు, రైతుల భూములకు నీరు అందించాలన్న లక్ష్యంతో మన ప్రభుత్వం ముందుకు వెళుతుంది. నిన్న చూశారు...సూపర్ సిక్స్ లో ఒకటైన మహిళలకు వరమైన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ప్రారంభించుకున్నాం, దీపం పథకం అందజేశాం, తల్లికి వందనాన్ని ఇస్తున్నాం, ఉపాధి అవకాశాలు పెంచే విధంగా పరిశ్రమను రాబట్టగలుగుతున్నాం. అమరావతిని పూర్తి చేసుకోగలుగుతున్నాం, పోలవరాన్ని తిరిగి ప్రారంభించుకున్నాం, ఇలా ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుంది. అదే స్ఫూర్తితో మన దర్శి నియోజకవర్గంలో కూడా అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళదాం, రైతుల కోసం రైతుల అభ్యున్నతి కోసం నేను మీలో ఒకరిగా రైతు బిడ్డగా మీ అందరి అభివృద్ధికి మీకు ఎప్పుడు సంపూర్ణ సహకారం అందిస్తానని మాట ఇస్తున్నాను. తాళ్లూరు ప్రాంతంలో మొగిలిగుండం రిజర్వాయర్ ను పూర్తి చేసుకోగలుగుతున్నాం, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించుకునేందుకు తాళ్లూరు, కురిచేడు లలో 30 కోట్లతో సబ్‌స్టేషన్ లను నిర్మించుకోగలుగుతున్నాం. ఇలా అనేక మంచి కార్యక్రమాల ద్వారా రైతుల కోసం, ప్రజల కోసం, మహిళల కోసం, నిరుద్యోగుల కోసం మన ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దొనకొండలో సోలార్ పార్కు ప్రారంభం కాబోతోంది, దర్శిలో అమృత్ పథకం తో తాగునీటి సరఫరా పథకం, జలజీవన్ పథకం, ఇలా అనేక పథకాలు ముందుకు వెళుతున్నాయి. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన, రోడ్లు, డ్రైన్లకు 15 కోట్లతో పనులు జరుగుతున్నాయని చెప్పారు. మరో ఐదు కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల మరమ్మత్తులు చేసుకోగలుగుతున్నాం, దర్శి నగరపాలక పంచాయతీగా ఉన్న దర్శిని గ్రేడ్ 2 మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకొని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అడుగులు వేస్తున్నాం, దర్శిలో మినీ స్టేడియం నిర్మాణం, ఆర్టీసీ బస్టాండ్ పునర్నిర్మాణం, డిగ్రీ కాలేజీ నిర్మాణం, అన్నా క్యాంటీన్ ఏర్పాటు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టబోతున్నామని చెప్పారు. తదుపరినూతనంగా ఎన్నికైన దర్శి నియోజకవర్గం లోని పి ఎ సి ఎస్ చైర్మన్ లను సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఐదు మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, మేడగం ఓబుల్ రెడ్డి, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, మహిళా నాయకురాలు శోభారాణి నూతనంగా ఎన్నికైన పి ఎ సి ఎస్ చైర్మన్ లు మరియు నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్నా కూటమి శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

సముద్రతీర ప్రాంతం పర్యవేక్షణ

(మొదటిపేజీ తరువాయి)

వినియోగించి పర్యవేక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అందుగాను పైలట్ ప్రాజెక్టుగా నిజాంపట్నం హార్బర్ సముద్ర తీర ప్రాంతాన్ని డ్రోన్ టెక్నాలజీతో పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు.సముద్రతీర ప్రాంతంలో ఈ డ్రోన్ టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఇతర రాష్ట్రాల నుండి వచ్చి వేట చేస్తున్న యాంత్రిక పడవలను గుర్తించవచ్చని, నిషేధిత వేట పరికరాలను వాడే పడవలపై అలాగే వేట నిషేధ కాలం అమలు తీరుపై,వేట నిషేధ ప్రదేశాలలో చేపల వేట ఏమైనా చేస్తున్నారా,రియల్ టైంలో బై క్యాచ్‌పై ప్రత్యేక నిఘా ఉంచవచ్చు అని చెప్పారు.అలాగే ప్రకృతి విపత్తుల కాలంలో ముందస్తు జాగ్రత్తలు,హెచ్చరికలు చేయడం,సముద్రతీర ప్రాంతంలో చేపట్టబోయే మారి కల్చర్ ను మ్యాపింగ్ చేయడం లాంటివి చేయవచ్చని చెప్పారు.అనంతరం మత్స్య రంగానికి సంబంధించిన పలు సమస్యలు, మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మత్స్యశాఖ కమిషనర్‌కు బొమ్మిడి రామకృష్ణ వినతి పత్రం అందజేశారు.స్పందించిన ఆయన ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జేడీ మెరైన్ అండ్ ఏపీకాఫ్ ఎండీ పి.సురేష్,మత్స్యశాఖ జిల్లా ఇంచార్జీ జేడీ పి.గాలి దేవుడు,మేకనైజ్డ్ బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోపిదేవి శ్రీనివాసరావు,స్వర్ణాంధ్ర బోటు యూనియన్ ఉపాధ్యక్షులు నాయుడు నరసింహమూర్తి,మెరైన్ ఫైబర్ బోటు యూనియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాయుడు గోపి,మోటరైజ్డ్ బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జాలి రాజు,టీడీపీ నాయకులు లంకె మీరయ్య,పితా సాయిబాబు,మత్స్యశాఖ విఎఫ్ఏ ఫయాజ్ అక్రమ్,మెరైన్ సిబ్బంది,సాగర మిత్రలు, బోటు ఓనర్స్, మత్స్యకారులు పాల్గొన్నారు.

శభాష్ వెలిగండ్ల పోలీస్

బాలుడి మిస్సింగ్ కేసు ఛేదించిన వెలిగండ్ల పోలీసులు

తల్లిదండ్రుల మందలింపుతో చిల్లపొదలలో దాకున్నా బాలుడు

తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని మరపగుంట్ల గ్రామానికి చెందిన చంద్రపాటి రామ్ కుమార్(11) నీ వారి తండ్రి కొండయ్య(38) మందలించడంతో ఇంటి నుండి పరారు అయినట్టు గ్రహించి వారి తల్లిదండ్రులు 100 కి సమాచారం అందించగా డీఎస్పీ సూచనలు, సీఐ భీమా నాయక్ సూచనలతో ఎస్సై కృష్ణ పావని తన సిబ్బందితో హుటాహుటిన మరపగుంట్ల గ్రామానికి చేరుకొని డ్రోన్ కెమెరాని ఉపయోగించి రెండు గంటల పాటు అవిశ్రాంతంగా శ్రమించి బాలుడు చిల్లపొదలలో దాంకొని ఉన్నట్లు గుర్తించి వారిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ క్రమంలో బాలుని తల్లిదండ్రులు ఎస్సీ, డిఎస్పి ,సీఐ, ఎస్సై కి కృతజ్ఞతలు తెలిపారు.

రెండు వాటర్ రిఫ్రిజిరేటర్లు అందజేత

విశాలాంధ్ర-సి ఎస్ పురం : మండలంలోని డీజీ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మరియు సచివాలయానికి రెండు వాటర్ రిఫ్రిజిరేటర్లు బీజీపేట పంచాయతీ చెందిన తులాబందుల చిన్న గురవయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు సురేంద్ర రవీంద్ర అందజేయడం జరిగింది ఈ రెండు రిఫ్రిజిరేటర్లు విలువ 50 వేల రూపాయల వరకు ఉంటుంది ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మరియు సచివాలయానికి రిఫ్రిజిరేటర్లు అందజేసిన దాతలు సురేంద్ర రవీంద్ర సిబ్బంది పంచాయతీ ప్రజలు అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోదావరి గ్రామ పెద్దలు పావలి తిరుపతయ్య తులాబందుల శ్రీనివాసులు తిరుపాలు సచివాలయ సిబ్బంది భువనగిరి శివ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాలు

రైతుల సేవా కేంద్రాలుగా పనిచేయాలి

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

విశాలాంధ్ర-దర్శి: వ్యవసాయ సహకార సంఘాలు రైతు సేవ కేంద్రాలుగా పని చేయాలని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా సొసైటీలు పనిచేయాలని, సిబ్బందితో సమన్వయం చేసుకొని పాలకవర్గం రైతులకు సేవ చేయాలని ఆమె కోరారు. రుణాల మంజూరు, తిరిగి చెల్లింపులు, బకాయిల వసూలు వంటి కార్యక్రమాల్లో రైతులను నొప్పించవద్దని ఆమె సూచించారు. సొసైటీలను బలోపేతంగా ఉంచాల్సిన బాధ్యతను రైతులకు అవగాహన కల్పించి రైతులకు సహకార సంఘాలుగా సొసైటీలు పనిచేయాలన్నారు. రుణాల మంజూరులో నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని ఆమె కోరారు. అదేవిధంగా సొసైటీల ద్వారా వచ్చే ఎరువులు, విత్తనాలు సక్రమంగా రైతులకు అందేందుకు కృషి చేయాలన్నారు. మన కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి

పవన్ కళ్యాణ్ , వ్యవసాయ శాఖ మాత్యులు అచ్చం నాయుడు రైతుల అభ్యున్నతికి చేస్తున్న కృషిని రైతులకు తెలియజేయాలన్నారు. మంచి చేయాలన్న పాలకులతో పాటు వరుణ దేవుడు కరుణ కూడా తోడైందని సకాలంలో వర్షాలు పడ్డాయని డ్యాములన్ని నిండాయని రైతులకు ఈ ఏడాది వ్యవసాయం లాభసాటిగా ఉండేందుకు సొసైటీలు, వ్యవసాయ అధికారులు, ఎన్ఎస్పి అధికారులు సమిష్టిగా పనిచేసి రైతులకు అండగా నిలవాలని డాక్టర్ లక్ష్మీ కోరారు.

నూతనంగా ఎన్నికైన పీఏసీఎస్ చైర్మెన్‌లు:-
కే చంద్రశేఖర్ బాబు, ఈస్ట్ వెంకటాపురం: దామ కృష్ణ, పసుపుగల్లు: పి శ్రీనివాస్ రెడ్డి, ముండ్లమూరు: మేదరమెట్ల వీరనారాయణ, మారెళ్ళ: బిజీ అంజయ్య, ఉమామహేశ్వరపురం: కాటూరి గురవయ్య, బొప్పుడువారిపాలెం: కే రామాంజనేయులు, నాగంబొట్లవారిపాలెం: వి సుబ్బయ్య, మన్నేపల్లి: జి రమణారెడ్డి, వెస్ట్ కంభంపాడు: వి చిన్న చెన్నయ్య, కురిచేడు: పి సీతారామయ్యపాలెం, మన్యం నాగేశ్వరరావు, ఎన్ఎస్పి అగ్రహారం: కాట్రాజు చిన్న వెంకయ్యలను సన్మానించిన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నాటశెట్టి పాపారావు, ఏపీఎస్ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు కడియాల లలిత సాగర్, ఏఎంసీ చైర్మన్ నాగవేణి సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ నారం శెట్టి పిచ్చయ్య, ఐదు మండల పార్టీ అధ్యక్షులు మరెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, మేడగం ఓబుల్ రెడ్డి, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, మహిళా నాయకురాలు శోభారాణి, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్నారు కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

చంద్రబాబు,పవన్‌కల్యాణ్ చిత్రాలకు పాలాభిషేకం

విశాలాంధ్ర-చీమకుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15న స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంను సూపర్ సిక్స్ లో భాగంగా ఏర్పాటు చేసింది. చీమకుర్తి బస్టాండ్ సెంటర్లో పెద్ద ఎత్తున మహిళలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫొటోకు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోకు పాలాభిషేకం చేశారు. ఈ పథకం మహిళలకు ఎంతో ఉపయోగదాయకుని, మహిళలు ఇక ఉచితంగా బస్‌లో ప్రయాణం చేయవచ్చని ఎఎంసి చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళా కౌన్సిలర్లు గొల్లపూడి రమాదేవి, గోరంట్ల అంజనీ దేవి, ఏ.ఏమ్.సి.డైరెక్టర్ వెంకాయమ్మ,టౌన్ పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, సెక్రెటరీ అవనిగడ్డ శేషయ్య, ఉన్నం సుబ్బారావు, రావిపాటి రాంబాబు, కందిమల్ల గంగాధర్, గొల్లపూడి సుబ్బారావు, గొల్లపూడి కోటేశ్వరరావు, జానీ భాష, పాపిరెడ్డి,గుడిపూడి అనిల్, దాసరి సురేష్, పాటిబండ్ల బిక్షాలు, కర్ణా ప్రసాదు, రంగనాయకులు, ఎరాల బాల, ఆమదుల్లా, నలబోలు శ్రీను, భీమవరం రమేష్,కొమరగిరి ఆంజనేయులు, పలువురు మహిళలు, పాలాభిషేకం కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని తూర్పు నాయుడుపాలెంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి డోలా శ్రీ బాలా వీరాంజనేయ స్వామి కార్యాలయం నందు ఎం నిడమలూరుకి చెందిన ఆళ్ళ అనుపమ వెడ్స్ బెజవాడ సురేష్‌లకు 30000లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంత్రి చేతుల మీదుగా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిడుగురాళ్ల సురేష్ బాబు ఉన్నారు.

ఏఎంసీగా భారతి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంకు చెందిన ఎంపీటీసీ తోకల భారతి శింగరాయకొండ ప్రభుత్వ పాఠశాలకు ఏఎంసీ చైర్మన్‌గా శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ఏఎంసీ చైర్మన్ పదవి రావటం మాకు ఆనందంగా ఉందని ఏపీఎం సుబ్బారావు అన్నారు. అనంతరం సిబ్బంది అభినందనలు తెలిపారు. ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రమాణ స్వీకారానికి అధిక సంఖ్యలో అభిమానులు తరలివెళ్లారు.

పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి: ప్రకాష్‌రావు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే ఆశించిన మేర దిగుబడులు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావు తెలిపారు. శనివారం మండలంలోని మునగపాడు గ్రామంలో ఆత్మ వారు నిర్వహించిన క్షేత్ర ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం పత్తి పంట 30 రోజులు కాలవ్యవధిలో ఉందని ఈ పంటలో రసం పీల్చే పురుగు ఉందని ఆ పురుగు నివారణకు లీటర్ నీటిలో ఏసిపేట్ 15 గ్రాములు మందును లేదా ఇమిడాక్లోరిషెడ్ 4 ఎంఎల్ ఎసిటమా షెడ్ రెండు గ్రాములు పిచికారి చేసినట్లయితే పురుగు నివారించవచ్చునని, సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటియం నాగభూషణం గ్రామ వ్యవసాయ సహాయకుడు మిడతల శ్రీను ,రైతులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరులోని నాగారు పమ్మ దేవాలయ ఆవరణలో శ్రీకృష్ణ యాదవ్ యూత్ ఆధ్వర్యంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాగారుపమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పలు వీధులలో తిరిగారు.

డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి గృహప్రవేశం

విశాలాంధ్ర -వెలిగండ్ల: ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి గృహప్రవేశం వెలిగండ్ల మండలంలోని కంకణంపాడు వెళ్లే రోడ్డు నందు అతిథి గృహప్రవేశాన్ని శుక్రవారం ప్రారంభించారు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేద పండితులు మంత్రోచ్ఛారణ నడుమ అట్టహాసంగా గృహప్రవేశం ప్రారంభించారు. ఈ క్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శ్యామల కాశిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, కొండు విజయ భాస్కర్ రెడ్డి, రావి శ్రీనివాసులు, ప్రముఖ పారిశ్రామికవేత్త చిలకల కృష్ణారెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్

బీరం వెంకటేశ్వర రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు యద్దనపూడి సాల్మన్ రాజ్, బొప్పరాజు లక్ష్మీనారాయణ, ప్రముఖ న్యాయవాది యర్రజాల బాల నారాయణ, బొబ్బ తిరుపతిరెడ్డి (పైలెట్), యేరువ చెంచి రెడ్డి, మాజీ సర్పంచ్ సానా జైపాల్ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, బొబ్బ రమణారెడ్డి, మాజీ సర్పంచ్ సోము చౌడరెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, కీసర రమణారెడ్డి, శ్రేష్ట ఫౌండేషన్ అధ్యక్షులు తగరం ఇమ్మానియేల్, ముక్కు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ యూత్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-మార్కాపురం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గాయం శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి శనివారం అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈయన పార్టీ ఆవిర్భావం నుండి అదే పార్టీలో కొనసాగుతూ ఉన్నారు. ఈయన స్వస్థలం తర్లుపాడు మండలం పోతలపాడు గ్రామం. ఈ సందర్భంగా గాయం మాట్లాడుతూ యువజన విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా తనపై ఎంతో నమ్మకంతో నియమించిన పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి , అలాగే నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. రాష్ట్ర ప్రజలు తిరిగి జగన్ ముఖ్య మంత్రిగా కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి గాయం శ్రీనివాస రెడ్డి అన్నారు.

యర్రగొండపాలెంలో 'బాబు ష్యూరిటీ -మోసం గ్యారెంటీ'

విశాలాంధ్ర - పెద్ద దోర్నాల: పెద్ద దోర్నాల మండలంలోని, బొమ్మలాపురం ఎడవల్లి,, గ్రామాల్లో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ గ్రామాలలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ, కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంటా వెంకట రమణారెడ్డి., బొమ్మలాపురం ఎంపీటీసీ భర్త నారాయణరెడ్డి, వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, షేక్షావలి, పాండురంగారెడ్డిలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

విశాలాంధ్ర - గిద్దలూరు : కార్యకర్తలకు అందగా ఉంటానని గిద్దలూరు వైఎస్ఆర్సిపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వెలుపల్లె గ్రామంలో పర్యటించారు. ప్రస్తుతం అనిశ్చితి గా ఉన్న ఇంచార్జి పదవితో సంబంధం లేకుండా వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటారని ఆయన అన్నారు. గ్రామంలో కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. అరగంట ముడియం వెంకట్ రెడ్డి, రంగారెడ్డి తత్తర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ తహసీల్దార్‌గా సురేష్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండల తహసీల్దారుగా పనిచేస్తున్న ఆవుల సురేష్ జిల్లా ఉత్తమ తహసీల్దార్ అవార్డు అందుకున్నారు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం ఒంగోలు పోలీస్ పేరెంట్స్ గ్రౌండ్స్‌లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతుల మీదుగా అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మండల ఆర్ ఐ వీఆర్వోలు సర్వేయర్లు కార్యాలయ సిబ్బంది సురేష్ కు అభినందనలు తెలిపారు.

వివాహ వేడుకల్లో 'దద్దాల'

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి వైయస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ శనివారం గురువాజీపేట గ్రామంలో పొలిమేరి వెంకటసుబ్బయ్య సుబ్బులు దంపతుల కుమార్తె ధనలక్ష్మి వివాహ వేడుకలోత్ల పాల్గొని నూతన వధువును ఆశీర్వదిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు. మడతల కస్తూరి రెడ్డి, చాగంరెడ్డి రాజమోహన్ రెడ్డి, రెక్కల మాలకొండ రెడ్డి, అంబటి వీరనాగిరెడ్డి, పోలంరెడ్డి బాలమాల కొండారెడ్డి, నరాల వెంకటరెడ్డి, కుమ్మరికుంట రవి, రాగి పిండి మధు, మల్లి, కుమ్మరికుంట అంకయ్య, సిద్ధారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఒంగోలు నగరంలో ఈనెల 20 నుంచి 25 వరకు జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ,శనివారం మండల కేంద్రమైన కొనకనమిట్ల లో సీపీఐ ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరించారు .ఈ సందర్భంగా సీపీఐ కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ మహాసభలకు సీపీఐ జాతీయ కార్యదర్శి రాజా ,రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పలువురు అగ్ర నేతలు హాజరవుతారని, 23న జరిగే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సిగినం వెంకటేశ్వర్లు, పివి కొండయ్య ,సిహెచ్ పెద్ద సిద్దయ్య బాలనాగయ్య పాల్గొన్నారు.

చంద్రబాబు,పవన్‌కల్యాన్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం

విశాలాంధ్ర-చీమకుర్తి : రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంను సూపర్‌సిక్స్‌లో భాగంగా ఏర్పాటు చేసింది. చీమకుర్తి బస్టాండ్ సెంటర్లో పెద్ద ఎత్తున మహిళలు ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు ఫోటోకు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోకు పాలాభిషేకం చేశారు. ఈ పథకం మహిళలకు ఎంతో ఉపయోగదాయకుని, మహిళలు ఇక ఉచితంగా బస్సులో ప్రయాణం చేయవచ్చని ఎఎంసి చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాదు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళా కౌన్సిలర్లు గొల్లపూడి రమాదేవి, గోరంట్ల అంజనీ దేవి, ఏ.ఏమ్.సి.డైరెక్టర్ వెంకాయమ్మ,టౌన్ పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, సెక్రెటరీ అవనిగడ్డ శేషయ్య, ఉన్నం సుబ్బారావు, రావిపాటి రాంబాబు, కందిమల్ల గంగాధర్, గొల్లపూడి సుబ్బారావు, గొల్లపూడి కోటేశ్వరరావు, జానీ భాష, పాపిరెడ్డి,గుడిపూడి అనిల్, దాసరి సురేష్, పాటిబండ్ల బిక్షాలు, కర్ణా ప్రసాదు, రంగనాయకులు, ఎరాల బాల, ఆమదుల్లా, నలబోలు శ్రీను, భీమవరం రమేష్,కొమరగిరి ఆంజనేయులు, పలువురు మహిళలు, పాలాభిషేకం కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఉగ్రను కలసిన దేవరపు దంపతులు

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మండలంలోని మోపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు దేవరపు మాల్యాద్రి, రమణమ్మ దంపతులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పామూరు ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గా దేవరపు రమణమ్మ ను నియమించడం పట్ల ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నుచ్చుపోద మాజీ సర్పంచ్ దేవరపు అధిలక్ష్మమ్మ, బొల్లా మున్నీ, ఇర్రి రమణమ్మ,, మోరుబోయిన సుశీల,,ధరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై మహేష్‌కు ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలో భాగంగా శుక్రవారం ఒంగోలులోని పోలీస్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా , పెద్ద దోర్నాల పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ విధులు నిర్వహిస్తున్న వి. మహేష్ కి శుక్రవారం ఒంగోలు నగరంలోని పోలీస్ గ్రౌండ్ మైదానంలో స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ చేతులు మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా తల తోటి సిబ్బంది, మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కళ్యాణంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, పట్టణ కౌన్సిలర్లు బూనబోయిన చంద్రశేఖర్, బిల్లా రమేష్, తెలుగుదేశం నాయకులు ఓ. వెంకటయ్య, కె. గోపాల్ రెడ్డి, బోనేని వెంకటేశ్వర్లు, బోధనబోయిన గోపాల కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు నంద్యాల శ్రీనివాసులు, దారం బాలగురువయ్య, తదితరులు పాల్గొన్నారు.

నరసింహ స్వామి ఆలయ వద్ద ...

విశాలాంధ్ర - పెద్ద దోర్నాల : మండల కేంద్రమైన పెద్ద దోర్నాలోని స్థానిక లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో దోర్నాల పంచాయతీ కార్యదర్శి ఎన్ శివ కోటేశ్వరరావు పాల్గోని, నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించరు.ఈ సందర్భంగా ఆలయ పూజారి కొండవీటి సుదర్శన చార్యులు, ప్రత్యేక పూజ నిర్వహించి, శాలువా వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయం వద్ద హరే కృష్ణ మరియు ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మష్టమి కార్యక్రమం. సందర్భంగా ఉట్టి మహా ఉత్సవాము కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉట్టి మహొత్సవ కార్యక్రమంలో యువకులు

ఉత్సాహంగా పాల్గొని, ఉట్టిని పగలగొట్టారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు బహువతులు అందజేశారు. చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలో అలంకారప్రాయంగా చిన్నారులు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మేజర్ పంచాయతీ కార్యదర్శి నాలాగుంట శివా కోటేశ్వరరావు.ఇస్కాన్ దోర్నాల మేనేజర్ శ్రీ మాన్ అమల నిమయి దాస్ స్వామి, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు సుదర్శన చార్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ఉట్టి బహస్త కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం అందరికి ప్రసాదాం వితరణ కార్యక్రమం నిర్వహించారు.

పలు గ్రామాల్లో...

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు మండలంలోని గొట్లగట్టు చినమనగుండం, పెదారికట్ల చిన్నారికట్ల సిద్ధవరం నాగంపల్లి తదితర గ్రామాల్లో రాధాకృష్ణుల విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. సాయంత్రం కొనకనమీట్లలో ప్రదర్శించిన కోలాట ప్రదర్శన ఆకట్టుకున్నాయి. గొట్లగట్లు ఉట్టిగట్టే కార్యక్రమం వేడుకగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

పలు దేవాలయాల్లో...

విశాలాంధ్ర-పీసిపల్లి : శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని శనివారం మండలంలోని పలు దేవాలయాలు నివాసాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా వైష్ణవ దేవాలయాలు నివాసాల్లో ఉదయం నుంచి అర్చనలు అభిషేకాలు వస్త్రాలంకరణ వివిధ రకాల పుష్పాలు తులసీమాలలతో అందంగా అలంకరించారు. అనంతరం శ్రీ కృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కాలనీ వాసులు చిన్నారులు శ్రీ కృష్ణ, రాధ, గోపికల వేషధారణలు వేశారు. ఉట్టి కొట్టడం పలుగ్రామాల్లో చిన్నారుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. హిందూ బంధువులు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సెయింట్ మార్క్ స్కూల్‌లో...

విశాలాంధ్ర-పామూరు : కృష్ణాష్టమి సందర్భంగా స్థానిక సెయింట్ మార్క్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు జన్మాష్టమి వేడుకలు వైభవంగానిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెయింట్ మార్క్ స్కూల్ అధినేత యం. జయకుమార్ పిల్లను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీకృష్ణ జననం, జీవితం అనేక కష్టాలతో ప్రారంభమైనదని అని, ఏనాడూ బాధపడకుండా తోటి వారిని సంతోషంగా ఉంచాడని ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఎన్ని అవాంతరాలు ఎదురైన లక్ష్యం సాధించడంలో వెనకాడవద్దని సందేశం ఇచ్చారు.

నూతన గృహప్రవేశం వేడుకల్లో బోండా ఉమ,దారపనేని

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు కు చెందిన నూతంగి వెంకట నరసింహారావు , లక్ష్మి కుమారులు నందన్ చౌదరి, నిఖిల్ చౌదరి లు నూతనంగా నిర్మించిన గృహంలో ప్రవేశం చేసి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం శనివారం నిర్వహించారు. ఈ వ్రతం లో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ లు పాల్గొని నూతంగి వెంకట నరసింహారావు కుటుంబ సభ్యులను అక్షింతలతో ఆశీర్వదించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నూతంగి వెంకట నారాయణ దంపతులు, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్ధన్‌రావు అండ్ బ్రదర్స్, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, దారపనేని చిన చెన్నయ్య, తిరివీధి కేశవరావు, హరికృష్ణ, గుర్రం రామసుబ్బారావు, దేవరపు మాల్యాద్రి, గోగినేని వెంకటేశ్వర్లు, మిరియం సుబ్బరాయుడు అండ్ బ్రదర్స్, చెనికల మహేష్ అండ్ బ్రదర్స్, మానం మల్లికార్జునరావు అండ్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

19న దివ్యంగ విద్యార్థులకు స్క్రీనింగ్ క్యాంపు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : నియోజకవర్గంలోని దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన ఉపకారణాలు ఇచ్చేందుకు ఈ నెల 19 న నియోజకవర్గం స్థాయిలో స్క్రీనింగ్ క్యాంపు గవర్నమెంట్ హై స్కూల్ నందు నిర్వాంచనున్నట్లు ఎంఇఓ ఆంజనేయులు తెలిపారు. 6 నుంచి 17 సంవత్సరాల లోపు గల దివ్యాంగ విద్యార్థులు అర్హులన్నారు. వైద్య నిపుణులు పరీక్షించి వైకల్యాన్ని బట్టి ఉపకారణాలకు సిఫార్సు చేస్తారన్నారు.గుర్తించిన విద్యార్థులకు అలింకో ద్వారా త్వరలో ఉపకారణాలు ఇస్తారన్నారు. వివరాలకు రిసోర్స్ పర్సన్స్ 9573434486 9573813407లకు సంప్రదించలన్నారు.

ఉత్తమ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా శ్రీనివాసులు

విశాలాంధ్ర-దర్శి : దర్శి విద్యుత్ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న పి శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని చేస్తున్న ఎస్పీఎం ఒంగోలు వారు ఉత్తమ సేవా పథకాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా అందుకున్నారు. సేవా పథకం అందు కున్న ఉన్నతాధికారులకు కింది స్థాయి సిబ్బంది హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఉడా చైర్మన్ రియాజ్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పామూరు : ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ఉడా) చైర్మన్‌గా షేక్ రియాజ్ నియమితులయ్యారు. శనివారం ఒంగోలు లోని జనసేన పార్టీ కార్యాలయంలో రియాజ్‌ను పా మూరు మండల జనసేన అధ్యక్షులు దర్శి ఏడు కొండలు, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి దొరస్వామి నాయుడులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గౌతు లచ్చన్న

విశాలాంధ్ర-చెరుకుపల్లి : సర్దార్ గౌతు లచ్చన్న చూపిన మార్గం ప్రజలం దరికీ అనుసరణీయమని మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని అన్నారు. గౌతు లచ్చన్న జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1909వ సంవత్సరం శ్రీకాకుళం జిల్లా సోంపేట మం డలం బారువ అనేకు గ్రామంలో జన్మించిన లచ్చన్న చిన్ననాటి నుండి ఆంగ్లే యులపై జరుగుతున్న ఉద్యమాల పట్ల ఆకర్షితుడై అనేక జాతీయ ఉద్యమా లలో పాల్గొన్నారన్నారు. బడుగు బలహీనవర్గాల కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడు లచ్చన్న అన్నారు. మూడు తరాల ఉద్యమాలైన జాతీయ ఉద్యమం, ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం, జై తెలంగాణ ఉద్యమాలలో పాల్గొన్న మహా మనిషి ఆయన అన్నారు. దోపిడీదారులు, ఆదిపత్య ధోర ణికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసి అట్టడుగు అభ్యు న్నతికి నిరంతరం కృషి చేశారన్నారు.ప్రజల తరఫున ఎన్నో పోరాటాలు చేసిన లచ్చన్న 35 సంవత్సరాల పాటు చట్టసభలలో ప్రాతినిధ్యం వహి ంచి పేదప్రజల హక్కుల కోసం అధికార ప్రతి పక్షాలు అనే తేడా లేకుండా పోరాటం చేశార న్నారు. ఆ పోరాటాల ఫలితమే ఆయనను సర్దార్‌ను చేసిందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత అంతటి పేరు కలిగిన గొప్ప నాయకుడు గౌతు లచ్చన్న అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిం చడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని ఆయన అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎండిఓ కేజిఏ శ్రీనివాసన్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రేపల్లె : స్వాతంత్ర్య సమరయోధుడు సర్ధార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు మేరకు టీడీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి రేపల్లె ఏబిఆర్ డిగ్రీ కాలేజీ ఎదుట గల గౌతు లచ్చన్న విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయ కులు అనగాని శివప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షులు మేక రామకృష్ణ, రేపల్లె నియోజకవర్గ గౌడ సంఘ నాయకులు జి.మురహరరావు, కేసన సోమయ్య, కేసర నరసింహ, పడమట సాంబయ్య, పడమట వెంకట సుబ్బారావు, వాక వెంకటేశ్వరరావు, కే.రవీంద్ర దాసరి, దాసరి అమర్నాథ్, ఎం.అంజయ్య, వై.వీరయ్య, కె.వి కృష్ణారావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - చీరాల టౌన్ : చీరాలలో సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను ఎమ్మెల్యే ఎం.కొండయ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం బారువా గ్రామంలో 1909 ఆగస్టు 16న జన్మించారని, భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత గౌతు లచ్చన్నకే సర్దార్ అను బిరుదు దక్కిందన్నారు. బెజవాడ గోపాలరెడ్డి ప్రకాశం పంతులు మంత్రివర్గంలో ఆయన మంత్రి వర్గాన్ని స్థాపించారని, ఆయన కుమారుడు శ్యామ్ సుందర్ శివాజీ ఎమ్మెల్యేగా చాలా కాలం పదవిలో ఉన్నార న్నారు. ప్రస్తుతం ఆయన మనవరాలు గౌతు శిరీష ఎమ్మెల్యేగా ఉన్నారని, సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను మనం జరుపుకోవడం మన అదృష్టం అని తెలిపారు. మునిసిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు,ఏఎంసి చైర్మన్ కౌతావరపు జనార్దన్, నరసింహారావు, పిచ్చయ్య, సూరగాని హనుమంతరావు, వల్లెపు వేణు, చేబ్రోలు శరత్ బాబు, బొమ్మిడి లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి

విశాలాంధ్ర - రేపల్లె : సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని లక్ష్మీ అమ్మ వారి కుంకుమార్చన కార్యక్రమం జరిగింది.కృష్ణాష్టమి కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాపట్ల జిల్లా దేవాలయాల ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీకృష్ణ జననం అద్భుతమని,పుట్టగానే యమునా నది దారి ఇచ్చిందని విషం పాలు ఇవ్వటానికి వచ్చిన పోతనను రక్తం పీల్చి సంహరించాడని, ఖాళీయ మర్దనం, కంస సంహారం, నోటిలో పద్నాలుగు లోకాలను చూపించటం, రాతిరోలు లాక్కొని వెళుతూ ఇద్దరు గంధర్వులకు మోక్షం ప్రసాదించాడన్నారు. పాలు, వెన్న, మీగడలను తోటి బాలురకు అందరికీ పౌష్టికాహారంగా పంచారు. ధర్మ రక్షా బంధనం కార్యక్రమం జరుపుకుంటూ హిందూ ధర్మ రక్షణకు పాటు పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, పరియోజన ప్రముఖ్ పడమట వెంకటేశ్వర రావు, జిల్లా ప్రభుత్వ సంబంధాల ప్రముఖ్ బొలగాని వెంకటేశ్వర్లు, ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ, మండల కన్వీనర్ పేరం కోటేశ్వరరావు, జంగం శ్యాంప్రసాద్, శొంటి బాబురావు,గౌరిపర్తి రాధమ్మ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చెరుకుపల్లి : సర్వమానవాళికి భగవద్గీతను అందించిన దార్శని కుడు శ్రీకృష్ణుని పుట్టిన రోజును పురస్కరించుకొని జరిపే పండుగ శ్రీ కృష్ణాష్టమి శ్రీకృష్ణుని వృత్తాంతం అంతా దుష్ట శిక్షణ శిష్ట రక్షణగా సాగింది.ఎన్నో వేల సంవత్స రాల క్రితం ఆయన చెప్పిన భగవద్గీత నేటికీ మార్గ దర్శకంగా జనబాహుల్యంలో తిరుగుతుందంటే ఆయన ముందు చూపు ఆయనను భగవంతుడిని చేసింది.పుట్టిన నాటి నుండే దుష్టుడైన మేనమామ కంశ సంహారంతో మొదలైన ఆయన జైత్రయాత్ర కురుక్షేత్రం వరకు మంచి కొరకే సాగింది.కృష్ణుని జీవితం గమనిస్తే అన్ని రకాల పార్శ్వాలు కనిపిస్తాయి.ఆయన పుట్టినరోజును దేశవ్యాప్తంగా ఉన్న హైందవ సోదరులు ఘనంగా జరుపుకుంటారు. శ్రీకృ ష్ణుడు తమ ఇంటికి రావాలంటూ మహిళామతల్లులు ఇంటి ముందు రంగ వల్లులు దిద్ది కృష్ణుని అడుగులుగా భావించి చిన్నచిన్న అడుగు లతో ఇంటి ముఖ ద్వారం చూపిస్తూ తీర్చిదిద్దుతారు.సాయంత్రం వేళల్లో ఆట పాటలు కృష్ణ గానామృతంతో మహిళలు,ఉట్టి కొట్టే కార్యక్రమంతో యువకులు పండుగ వాతావరణంలో కృష్ణాష్టమి ఘనంగా జరుపుకున్నారు.చిన్నారులకు కృష్ణుడు, గోపిక వస్త్రధారణలో ముస్తాబు చేసి కోలాటాన్ని మహిళలు నిర్వహించారు.

విశాలాంధ్ర-యద్దనపూడి: మండలంలోని అనంతవరం, యద్దనపూడి, పూనూరు, పోలూరు, గన్నవరం, యనమదల,వింజనంపాడు తదితర గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని పుట్టినరోజును పురస్కరించుకొని గ్రామాలలో యువత చిన్నారులు,ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. శ్రీకృష్ణుడు తమ ఇంటికి రావాలంటూ మహిళామతల్లులు ఇంటి ముందు రంగవల్లులు దిద్ది కృష్ణుని అడుగులుగా భావించి చిన్నచిన్న అడుగులతో ఇంటి ముఖద్వారం చూపిస్తూ తీర్చిదిద్దుతారు.సాయంత్రం వేళల్లో ఆటపాటలు కృష్ణ గానామృతంతో మహిళలు,ఉట్టి కొట్టే కార్యక్రమంతో యువకులు పండుగ వాతావరణంలో కృష్ణాష్టమి ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులకు కృష్ణుడు,గోపిక వస్త్రధారణలో ముస్తాబు చేసి కోలాటం కార్యక్రమాన్ని మహిళలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నల్లపనేని రంగయ్య చౌదరి,కనపర్తి నాగేశ్వరరావు ,గుదే తారక రామారావు,రాయపాటి సీతయ్య,కొరటాల వంశీకృష్ణ, కోయ సతీష్,వజ్జా సుబ్బరామయ్య, కర్లపూడి నారాయణస్వామి,సింగ్ చంద్రశేఖర్, జంపని రాజేష్, సూరిశెట్టి శ్రీనివాసరావు, గండు గోపికృష్ణ, పోపూరి సాంబశివరావు, పోపూరి హనుమంతరావు, వంకాయలపాటి సుబ్బారావు, ఈరపనేని వాసు, దరువూరి వీరయ్య చౌదరి, ఈదల అనిల్, గుమ్మడి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి నిర్మూలనకు సహకరించండి

- ఎస్సై టి.అనిల్ కుమార్

విశాలాంధ్ర-చెరుకుపల్లి : నేటి సమాజంలో యువత మొదలుకొని పెద్దల వరకు మత్తు పదార్థాలకు బానిసలై ఆరోగ్యంతో పాటు జీవితాలను సర్వనాశనం చేసుకుంటు న్నారని ఎస్సై టి.అనిల్ కుమార్ అన్నారు.శనివారం స్థానిక ఐలాండ్ సెంటర్లో మత్తు పదార్థాల వాడకం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు స్వార్థపరులైన వ్యక్తుల కారణంగా సమాజంలోకి మత్తు పదార్థాలు ప్రవేశించాయన్నారు. చదువుకునే పిల్లలు వీటి పట్ల ఆకర్షితులై బంగారం లాంటి భవిష్యత్తును అంధకారం లోకి నెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దీని నిర్మూలనకు ప్రజలంతా కలిసికట్టుగా పనిచేసినప్పుడే సాధ్యపడుతుందని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల అమ్మకం గురించి రవాణా గురించి ఏదైనా సమాచారం లభించి నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1972కు తెలియజేయాల న్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియజేసినప్పటికీ వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. సమాచారం చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని కనుక ప్రజలు ఈ మత్తు పదార్థాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

రియాజ్‌ను కలసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-చీరాల : ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా జనసేన నాయకులు షేక్ రియాజ్ నియామకం పార్టీ బలోపేతానికి దోహదం చేస్తుందని జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ అన్నారు. ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఉమ్మడి ప్రకాశం జిల్లా జన సేన పార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్ నియమితులైన సంద ర్భంగా చీరాల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఆయనను శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల అధ్యక్షుడు ఉగ్గిరాల మార్కండేయులు, హనుమ కొండ కిషోర్, సీనియర్ నాయకులు మామిడాల శ్రీనివాస రావు, సెంట్రల్ ఆంధ్ర ప్రోగ్రాం కమిటీ సభ్యుడు తోట రాజ్ కుమార్, లాయర్ కనపర్తి రామారావు, పట్టణ యువనాయకుడు ఎరిచర్ల అశోక్ కుమార్, లక్కాకుల నాగేశ్వరరావు, ఐటీ విభాగం నాయకులు సోమిశెట్టి కిరణ్, కడలి లక్ష్మణ్, గవర్నమెంట్ హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యురాలు లక్కాకుల లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా నాగూర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రేపల్లె : ప్రతి ఒక్కరూ సమాజంలో సేవ చేయడానికి కృషి చేయాలని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ అన్నారు.శుక్రవారం పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ నాగూర్ జన్మదిన వేడుకను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.ఈ సందర్భ ంగా రామకృష్ణ మాట్లాడుతూ జన్మదిన వేడుకలు చేసు కుంటూ వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగు లకు పండ్లు పంచాలనే ఆలోచన రావడం గర్వించదగ్గ విషయం అన్నారు. ప్రతి ఒక్కరూ తమ సంతోషాలతో పాటు పక్కవారి సంతోషం గురించి కూడా ఆలోచిం చడం సమాజంలో మంచి వాతావరణాన్ని సృష్టిస్తుంద న్నారు. షేక్ నాగూర్ మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,అనగాని శివప్రసాద్ వారి సేవా దృక్పథంతోనే వారి అడుగుజాడల్లో నడుస్తూ తన వంతుగా తాను ఎదుటి వ్యక్తికి సహాయం చేయాలనే ఆలోచనతోనే పండ్లు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. రానున్న కాలంలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో తెలుగు యువత ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలుగు యువత అధ్య క్షులు నాగూర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సి లర్‌లు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం మురహరి రావు, పంతగాని ప్రేమలత, మంత్రి అనగాని వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలు పొందిన అధికారులకు అభినందనలు

విశాలాంధ్ర-కర్లపాలెం : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాలు పొందిన కర్లపాలెం మండల అధికారులకు ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు అభినందనలు తెలిపారు. మండలం లోని ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తూ,తమ ఉద్యోగ బాధ్యతలకు వన్నె తెస్తున్నందుకు గాను ఉత్తమ ఉద్యోగస్తులుగాను అత్యుత్తమ అధికారులు గాను గుర్తింపు పొంది 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందిన అధికారులు అందరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మండలం లోని కర్లపాలెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్రకి, మండల పరిషత్ అడ్మినిస్ట్రేషన్ అధికారి రజనీకి, మండల వ్యవసాయ అధికారి సుమంత్‌కి, కర్లపాలెం పంచాయతీ కార్యదర్శి సునీతకి, ప్యార్లీ గ్రామ ఆయుర్వేద వైద్యులు సిద్ధార్థకి, మండల పరిషత్ పాలక మండలి సభ్యునిగా కర్లపాలెం మండల పరిషత్ తరఫున హృదయ పూర్వక అభినందనలు శుభా కాంక్షలు తెలిపారు. క్రమశిక్షణతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ భవిష్య త్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ మరిన్ని ప్రశంసా పత్రాలు పొందాలని,అత్యున్నత శిఖరాలు అందుకోవాలి అని మనస్ఫూర్తిగా ఆయన కోరారు.

చదువు కోసం ఆర్థిక సాయం

విశాలాంధ్ర – చీరాల : మండల పరిధిలోని దేవాంగపురి శివాలయంలో బట్ట మోహన్ రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యా ర్థికి ఆర్థిక సహాయం శనివారం అందించారు. దేశాయి పేటకు చెందిన పింజల దుర్గాప్రసాద్ ఇంజనీరింగ్‌లో సీటు సంపాదించగావారి బంధువు పింజల పోలయ్యకు రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహన్‌రావు మాట్లాడుతూ పేద విద్యా ర్థులకు చేయూతనందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు. 60 మంది అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.బండ్ల బాపయ్య విద్యా సంస్థల కమిటీ సహాయ కార్యదర్శి బండ్ల రవీంద్రనాథ్ విద్యార్థికి సహాయం అందించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు బందారు రాజేష్, గుత్తి పరంజ్యోతి, రోహిణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మండల అధ్యక్ష పదవి ఎస్సీలకు కేటాయించాలి

విశాలాంధ్ర-పర్చూరు : పర్చూరు మండల వైసీపీ అధ్యక్ష పదవి ఎస్సీలకు కేటాయించాలని కోరుతూ వైసీపీ జిల్లా అధ్యక్షులు మెరుగు నాగార్జునకు వినతి పత్రాన్ని అందించారు. అలాగే పర్చూరు మండల పరిస్థితుల గురించి వివరించారు. గతంలో ఇంకొల్లు మండల అధ్యక్ష పదవి దళితులకు కేటాయించిగా ప్రస్తుతం ఆరు ఆరు మండలాలలో దళితులకు ఒక్కటి కూడా కేటాయించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.విషయాన్నీ ముందుగా పర్చూరు నియోజకవర్గ ఇంచార్జి గాదె మధుసూదన్ రెడ్డిని కోరగా అయన స్పష్టత ఇవ్వనందున మెరుగు నాగార్జున దృష్టికి తీసుకువెళ్ళటం జరిగిందని తెలిపారు.పార్టీ నాయకులు కార్యక్రమంలో కూరాకుల ఇసాక్,కట్టా రత్నం,గేరా స్వరాజ్,బండి రాంబాబు, జంగా వంశీ, బిళ్ళా అశోక్, రేగులగడ్డ అరుణ్ పాల్గొన్నారు.

బహుమతుల ప్రధానోత్సవం

విశాలాంధ్ర – చీరాల రూరల్ : చీరాల మూడు రోడ్ల సెంట ర్‌లో ఉన్న ఎస్ఆర్‌జి వన్ కళ్యాణ మండపంలో ఫీవర్ కరాటే బెల్ట్ సర్టిఫికెట్ బహుమతుల ప్రధానోత్సవ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య, సినీ నటుడు సుమన్ పాల్గొన్నారు.విజేతలైన విద్యార్థు లకు సర్టిఫికెట్, బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరాటే వంటి రక్షణాత్మక విద్యలను యువత చిన్నప్పటినుండే అభ్యసించడం వలన మానసిక శక్తి, శరీర దారుఢ్యం పెరుగుతాయన్నారు.ఆత్మ రక్షణ విద్యల ద్వారా ఆపదలను ఎదుర్కో వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,తల్లి దండ్రులు,నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర – నిజాంపట్నం : కృష్ణాష్టమి పర్వదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రేపల్లె నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో నిర్వహించిన వేడుకలలో నిజాంపట్నం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య ఆయన సతీమణి మాజీ ఎంపీపీ నర్రా నాగమణి పాల్గొని కృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు.నిజాంపట్నంలోని గోకుల్ నగర్ లో సాయంత్రం నిర్వహించిన శ్రీకృష్ణుడి ప్రతిమ ఊరేగింపు కార్యక్రమాన్ని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అలాగే ఉట్టికొట్టే కార్యక్రమంలో నర్రా సుబ్బయ్య దంపతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.వారి వెంట బీసీ సంక్షేమ సంఘం యువజన బాపట్ల జిల్లా అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు,గ్రామ పెద్దలు, ప్రజలు,మహిళలు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థినులకు ఉచిత సైకిల్ పంపిణీ

విశాలాంధ్ర – ఇంకొల్లు : మండలంలోని దుద్దుకూరు గ్రామ వికాస్ ట్రస్ట్ ప్రకాశం గ్లోబల్ ఎన్ఆర్ఐ ఫోరం సంయుక్తంగా శనివారం ఆచార్య ఎన్జీ రంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 35 మంది విద్యార్థినులకు ఉచితంగా సైకిలను పంపిణీ చేశారు.అదేవిధంగా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ గదిని ప్రధానోపా ధ్యాయులు కటారి భాస్కరరావు ప్రారంభించారు.ఇందులో ఆరు కంప్యూ టర్లను, నాలుగు లాప్‌టాప్‌లను విద్యార్థులకు అందుబాటులో ఉంచారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చెన్నుపాటి జనార్ధన్ రావు, సర్పంచ్ మల్లం శ్రీనివాసరావు,విద్యా కమిటీ చైర్మన్ జరుగు లాబాలకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా వృద్ధాశ్రమ 30వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-వేటపాలెం : దేశాయిపేట నీలకంఠాపురంలోని అనాథ వృద్ధాశ్రమం 30వ వార్షికోత్సవం, ఆదరిఒపు సత్రం ప్రారంభోత్సవ కార్యక్రమాలు శనివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య పాల్గొన్నారు.30 సంవత్సరాల నుండి శ్రమలకు ఓర్చి నడుపుతున్న అనాథ వృద్ధాశ్రమం కమిటీ సభ్యులను ఆయన అభినం దించారు. వ్యవస్థాపకులు సత్రం మల్లేశ్వరరావు ప్రెసిడెంట్ గుత్తి విశ్వేశ్వర రావును ప్రత్యేకంగా అభినంది ంచారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం పంపిణీ చేసిన అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, తెలుగుదేశం పార్టీ స్టేట్ సెక్రెటరీ నాసిక వీరభద్రయ్య, నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నాదస్వర విద్వాన్ నటరాజుకు సత్కారం

విశాలాంధ్ర-చీరాల : శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని పట్టణంలోని రామాలయం వీధిలో ఉన్న మహాలక్ష్మమ్మ అమ్మవారి కమిటీ వారు నూరవ వార్షికోత్సవ సందర్భంగా నాదస్వర విద్వాన్ చావలి వెంకట నట రాజును శని వారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు భువనగిరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ నటరాజు నియోజకవర్గ వాద్యకళాకారుల సంఘం అధ్యక్షులుగా విశిష్ట సేవలు అందించారన్నారు. 2018లోనే ఉగాది పురస్కార్ అవార్డును అందుకున్నట్లు వివరి ంచారు. ఎన్టీఆర్ కళా పరిషత్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి కచేరీ పోటీల్లో వరుసగా మూడుసార్లు బహుమతులు సాధించినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో కమిటీ కోశాధికారి దాసరి భవర్దాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌ను నిషేధించండి

విశాలాంధ్ర-చీరాల రూరల్ : బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో, చీరాల డీఎస్పీ మొహమ్మద్ మొయిన్ సూచనలతో చీరాల రెండవ పట్టణ సీఐ నాగ భూషణం పర్యవేక్షణలో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పేరాలలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్లా కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా డ్రగ్స్ వాడకం ఆరోగ్యానికి హానికరమని తెలిపారు.డ్రగ్స్ వాడకం ప్రాణాంతక మవుతుందని,డ్రగ్స్ వాడకం ఆపివేయాలన్నారు.డ్రగ్స్ వాడకం, విక్రయం చట్ట వ్యతిరేకమన్నారు. ఎవరైనా డ్రగ్స్‌ను గురించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంటాయన్నారు.కార్యక్రమంలో సిబ్బంది, యువత, ప్రజలు పాల్గొన్నారు.

వాజ్ పేయికి ఘన నివాళులు

విశాలాంధ్ర-చీరాల రూరల్ : మండలంలోని దేవాంగపురి గ్రామ పంచాయ తీలో స్వామి వివేకానంద అసోసియేషన్ ఆఫ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచాయితీ కార్యదర్శి ఎం.శ్రీనివాస రావు మాట్లాడుతూ స్వర్ణ చతుర్భుజి ద్వారా రహదారులను నిర్మించడం,అణు పరీక్షలను చేయడం, భారత రక్షణ సామర్థ్యాన్ని పెంచడం తదితర ప్రజోప యోగ పనుల స్ఫూర్తికర్త వాజ్ పేయి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, భాజపా నాయకులు నాసిక శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి బాలుడి మృతి

విశాలాంధ్ర-రేపల్లె : రాచూరు కాలువలో ఈత నిమిత్తం వెళ్లిన బాణాల ఆకాష్ (15) బాలుడు శుక్రవారం కాలువలోదిగి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి కొట్టుకుపోవడం జరిగిందని రేపల్లె ఫైర్ ఆఫీసర్ వై.వెంకటేశ్వర్‌రావు తెలిపారు.రేపల్లె అగ్నిమాపక శాఖ సిబ్బంది,రెస్క్యూ కాల్ అందిన వెంటనే వెళ్లి గ్రామ ప్రజలు,ఫైర్ సిబ్బంది సహకారంతో మృతదేహాన్ని గుర్తించి కాలువలో నుండి వెలికి తీశారు.అప్పటికే బాలుడు మృతి చెంది ఉన్నాడని ఫైర్ ఆఫీసర్ తెలిపారు. అనంతరం భట్టిప్రోలు పోలీసు వారికి బాలుడు మృత దేహాన్ని అప్పగించారు.

సీపీఐ 28వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర-త్రిపురాంతకం : సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలకు సంబందించిన గోడ పత్రాలను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి శ్రీనివాస్ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య మాట్లాడుతూ ఆగస్టు నెలలో 23 న జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఒక్కో కుటుంబం నుండి ప్రతి ఒక్కరు తరలి రావాలని కోరారు. మండలంనో ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున, సీనియర్ నాయకులు వై టి ఆంజనేయులు, ఎ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ రిలీఫ్ ఫండ్ రూ.28.30 లక్షలు మంజూరు

- అత్యధికంగా ప్రకాశం జిల్లాకు 6 కోట్లు,కనిష్టంగా అల్లూరి సీతారామరాజు
- జిల్లాకు 7 లక్షల 85 వేలు
- మంత్రి స్వామికి అభినందనలు తెలిపిన దళిత నేత నీలం

విశాలాంధ్ర-ఒంగోలు : చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్ ను దళిత నాయకుల డిమాండ్‌లో ఎట్టకేలకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి మంజూరు చేయించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు అప్పటికప్పుడు రిలీఫ్ ఇచ్చి ఆదుకోవలసిన ప్రభుత్వాలు బాధితుల సహనాన్ని పరీక్షిస్తున్నాయన్నారు. ఎస్సీ ఎస్టీలు హత్యకు గురైన ఘటనలలో ప్రత్యేక పరిస్థితులలో 10 లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నిర్ణయం తీసుకున్న అమలు కావడం లేదన్నారు. గతంలో ఆయా జిల్లాలలో ట్రెజరీల ద్వారా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ బిల్లులు మంజూరు అయ్యేవి గతంలో బ్యాంకు చెక్కులు ఇచ్చేవారు. కానీ ఈ విధానాన్ని స్వస్తి పలికి పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా అమరావతి కేంద్రంగా ఎస్సీ ఎస్టీ రిలీఫ్ బిల్లులు కూడా ఇవ్వాలని గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. చట్ట ప్రకారం ఎస్సీ ఎస్టీ కేసుల్లో రిలీఫ్ 51% కేంద్ర ప్రభుత్వం 49% రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా 100% నిధులు మంజూరు చేయాలి కానీ ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ వచ్చినా కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ నిధులను ఎస్సీ ఎస్టీ బాధితులకు ఇవ్వకుండా దారిమళ్లించి ప్రభుత్వ పథకాలైన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం లాంటి పథకాలకు వాడుకుంటుందన్నారు. అలాగే సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ లావణ్య వేణి ని కలిసి కూడా రిలీఫ్ ఫండ్స్ పై ఫిర్యాదు చేశామన్నారు. ఎట్టకేలకు సుమారు ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్ 90 కోట్లు మంజూరు కావలసి ఉండగా 28 కోట్ల 30 లక్షల రూపాయలు రిలీఫ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి దళిత నాయకుల డిమాండ్ మేరకు మంజూరు చేయించారు. వీలైనంత త్వరగా ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ల సబ్సిడీ రుణాలు కూడా మంజూరు చేయించాలని శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : భారత కమ్యూనిష్టు పార్టీ సిపిఐ రాష్ట్రా 28 వ మహాసభలు ఈ నెల ఆగష్టు 20 నుండి 25 వరకు ఒంగోలు జరుగుతున్నాయని ఈ మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఎస్ కెవై పెద్ద మస్తాన్ కోరారు. సీపీఐ 28వ రాష్ట్ర మహా సభ గోడపత్రికను శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సీపీఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పెద మస్తాన్ మాట్లాడుతూ భారత కమ్యూనిష్టు పార్టీ ఆవిర్భవించి నేటికి 100 సంవత్సరం అయిందని నాటి నిజం నవాబులు నుండి భూమి కోరకు భుక్తి కొరకు సమసమాజ స్థాపనే ధ్యేయంగా కార్మిక కర్షక రైతుల కొరకు ఆనేక ఉద్యమాలు పోరాటాలు చేసి కార్మికుల హక్కులను సాధించేందుకు ఎంతో మంది నాయకులు అసువులు బాసారని వారి త్యాగాల ఫలితమే కార్మిక కర్షక భూసంస్కరణల చట్టాలు అమలు జరుగుతున్నాయన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ నాటి నుండి నేటి వరకు అధికారం లేకపోయిన ఎన్నో విజయాలు సాధించిందన్నారు. త్వరలో జరగబోయే రాష్ట్ర సీపీఐ మహా సభలకు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు గువ్వల నరసింహులు, ఎస్.కె మౌలాలి బి.రమేష్ నారాయణ గోవిందు పాల్గొంటారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - బేస్తవారిపేట : 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని పూసలపాడు సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఆవుల రమణారెడ్డి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 10వేల విలువ గల క్రీడాదుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు రమణారెడ్డికి అభినందనలు తెలియజేశారు.

ఘనంగా కృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండల కేంద్రమైన పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవస్థానం లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ గిరిరాజు నరసింహ బాబు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అర్చనలు, అభిషేకంలో వస్త్రాలంకరణ వివిధ రకాల పుష్ప అలంకరణలో శ్రీకృష్ణుడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉట్టి కొట్టినవారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు సాయిబాబా, భక్తులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా అవార్డు అందుకున్న వెలుగు ఏపీఎం దేవరాజ్

విశాలాంధ్ర-తాళ్లూరు: ఉత్తమ సేవలు అందించినందుకు మండలంలో ఏపీఎం దేవరాజ్, గ్రంధ పాలకురాలు వంగా విజయకుమారిలకు ఉత్తమ సేవా అవార్డులు అందాయి. మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా వారికి అందించారు. అవార్డులు అందుకున్న వారికి పలువురు నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

కనిగిరిలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-కనిగిరి : పేదలకు ఆరోగ్య సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 305 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా, వారిలో 130 మందికి కంటి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. వీరిని ఆగస్టు 20న శంకర కంటి ఆసుపత్రికి ప్రత్యేక వాహనాల్లో తరలించనున్నారు. ఈ వాహనాల ఏర్పాటును ఎమ్మెల్యే స్వయంగా చేపట్టనున్నట్టు తెలిపారు. బీపీ అలాగే షుగర్ పరీక్షలను నిర్వహించారు. ఎమ్మెల్యే స్వయంగా శిబిరానికి వచ్చి వృద్ధులను పరామర్శించి వారికి కంటి అద్దాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల ఆరోగ్య సంరక్షణే నా ధ్యేయం అని ఇలాంటి శిబిరాలు తరచూ నిర్వహిస్తానని తెలిపారు. వృద్ధులు అధిక సంఖ్యలో ఈ శిబిరానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు, ఎన్డీఏ కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

విశాలాంధ్ర-తాళ్లూరు: మండలంలో శ్రీ క్రిష్టాష్టమి వేడుకలు శనివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గుంటి గంగ వద్ద శ్రీ క్రిష్ణ దేవాలయాన్ని సుంద రంగా అలంకరించి స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేసారు. ఆయా గ్రామాలలో చిన్నారులకు శ్రీ క్రిష్ణుని వేష దారణ చేసి బాల క్రిష్ణుల, రాధాల రూపంలో సందడి చేసారు. ఉట్టి కొట్టించారు.

సీఎం రిలీఫ్‌పండ్ చెక్కు అందజేత

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలం కోవిలంపాడు గ్రామానికి చెందిన మారెళ్ల వెంకట రాయులు ఆరోగ్య రీత్యా హాస్పిటల్ లో వైద్య ఖర్చులకు కనిగిరి టీడీపీ ఆఫీస్‌లో ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్‌కు అప్లై చేశారు. దానిని సీఎంఆర్‌ఎఫ్ కింద రూ. 2. 50వేల చెక్కును కనిగిరి శాసన సభ్యులు డా॥ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మారెళ్ల వెంకటరాయులు కుమారుడైన మారెళ్ల కృష్ణ మోహన్‌కు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మోహన్ మాట్లాడుతూ సీఎంఆర్‌ఎఫ రావడానికి కృషి చేసిన కనిగిరి శాసన సభ్యులు డా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కోవిలంపాడు యువ నాయకులు ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికారి ప్రతినిధి షేక్ రజ్జబ్ బాషా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

వివాహ వేడుకల్లో దద్దాల

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలం గణేషుని పల్లి గ్రామంలో జాజుల మాల కొండయ్య-జయమ్మ కుమారుడు వెంకటరవి పెళ్ళిసందడి వేడుకలో పాల్గొని నూతన వరుడిని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి వైయస్సార్ సీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్. ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షులు పాలగుల్ల మల్లికార్జున రెడ్డి, భువనగిరి వెంకటయ్య, బైరెడ్డి తిరుపతిరెడ్డి, జాజుల తిరుపాలు, మితి కాల గురవయ్య, బసివి చంద్ర శేఖర్, అడియారం వెంకటేశ్వర్లు, యన మల నాగరాజు, ఆవుల భాస్కర్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సైకం ఏడు కొండలురెడ్డి, గోడి నారాయణరెడ్డి, షేక్ గౌస్ బాషా, కందుల నారాయణరెడ్డి, జాజుల తిరుపాలు,లాక పెద్దన్న, జాజుల పిచ్చయ్య, జాజుల అల్లూరయ్య, గోగులబాలయ్య, జాజుల కొండయ్య, నాగం వీరబ్రహ్మం పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లుకు పోలీస్ మెడల్ ఫర్ మెమోరియస్ సర్వీస్ అవార్డు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : పోలీస్ మెడల్ ఫర్ మెమోరి యల్ సర్వీసు అవార్డును అద్దంకి వెంకటేశ్వర్లు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు నుంచి అందుకున్నారు.పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన ఒంగోలు పీటీసీలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా హోదాలో ఉద్యోగ విరమణ చేశారు. జిల్లాలోని చెరుకుపల్లి మండలం పులిగడ్డవారి పాలేనికి చెందిన ఆయన కానిస్టేబుల్‌గా 1983లో ఉద్యో గంలో చేరిన ఆయన అంచలచెలుగా ఎదిగారు.ఉద్యోగ సమ యంలో 205 రివార్డులతో పాటు ఉత్తమ సేవా పతకం, సెంట్రల్ హోం మినిస్టర్ మెడల్,ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్నారు. ముఖ్యంగా లాలాపేటలో దొంగనోట్ల కేసు, గోల్డ్ కుంభకోణం, ఎర్రచందనం దుంగల వంటి పలు కేసులను ఛేదించడంలో కీలకంగా పనిచేశారు.పల్నాడు ప్రాంతంలో పని చేసిన కాలంలో నక్సలైట్ల కేసులో చురుకుగా పనిచేసి పలువురిఅరెస్ట్ చేశారు. ఉద్యోగ విరమణ అనంత రం సామజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తు పేద విద్యార్థు లకు ఆర్థిక సాయం అందించి వారి భవిష్యత్‌కు బంగారు బాట వేశారు.ఉద్యోగ సమయంలో పనిచేసిన ప్రాంతంలో పేద విద్యార్థులను గుర్తించి పూర్తి స్థాయిలో చదివించారు. అందులో ఇప్పుడు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారు.2003 మెట్టగౌడపాలెం ఇంజినీరింగ్ విద్యార్థిని దత్తత తీసుకుని పూర్తిగా ఆర్థిక సాయం అందించారు.2012లో ఐలవరం గ్రామంలో ఇంటర్ విద్యార్థికి ఆర్థిక సాయం, భట్టిప్రోలులో ఎస్సైగా పనిచేస్తున్న సమయంలో వెల్లటూరులో తండ్రి అప్పుల ఊబిలో చిక్కుకుని చనిపోతే కూతురుని చదివించగా ప్రస్తుతం పోలీస్ కానిస్టేబుల్‌గా పని చేస్తోంది. 2018లో దాచేపల్లిలో ఓ బాలికను దత్తత తీసుకుని ఉన్నత చదువులు చదివించారు.మానవత్వం చాటుకున్న పోలీస్‌గా నిలిచారు.

ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఆర్ఐ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-పిట్టలవానిపాలెం : పిట్టలవానిపాలెం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేస్తున్న శ్రీనివాసరావు నిర్వహణలో అంకితభావంతో ఆయన చేసిన మంచి సేవలకు గుర్తింపుగా శుక్రవారం బాపట్లలో నిర్వహించిన స్వాత ంత్ర్య దినోత్సవ వేడుకలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భం గా ఆయనకు ప్రజాప్రతినిధులు, తహసీల్దార్, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, పలువురు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్తేర్ రాణి అందరికీ ఆదర్శం

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో అందుతున్న నాణ్యమైన వైద్యసేవల పట్ల ఆకర్షితురాలైన ఒంగోలు రిమ్స్ హెడ్ నర్స్ జి ఎస్తేర్ రాణి తన కూతురు ప్రసవాన్ని జిల్లా కేంద్రంలో కాకుండా కనిగిరిలోనే జరిపించారు. ఆసుపత్రి సేవలను మెచ్చుకొని హాస్పిటల్ అభివృద్ధి కోసం రూ.10వేల రూపాయల విరాళాన్ని అందించి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. కంగారు మదర్ కేర్ సెంటర్‌లో ఉన్న ఆధునిక వసతులు, వైద్య సిబ్బంది చూపిన శ్రద్ధ తనను ఎంతో ఆకట్టుకున్నాయని ఆమె పేర్కొన్నారు. గతంలో ఇదే ఆసుపత్రిలో నర్స్‌గా పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకు ంటూ, ఇప్పుడు ఇది గర్వించదగ్గ స్థాయికి ఎదిగిందని అభిప్రాయపడ్డారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఈ చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బుల్లా బాలబాబు, చెన్న కోమలిదేవి, తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ గౌతు లచ్చన్న సేవలు మరువలేనివి

- ఇన్‌ఛార్జ్ సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్

విశాలాంధ్ర - బాపట్ల : సర్దార్ గౌతు లచ్చన్న సేవలు మరువలేనివని,వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసు కొని యువత ముందుకు వెళ్లాలని ఇన్‌ఛార్జ్ సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్ అన్నారు.శనివారం సర్దార్ గౌతమ్ లచ్చన్న జయంతి సందర్భంగా బాపట్ల చీల్ రోడ్‌లోని ఆయన విగ్రహానికి జి.గంగాధర్ గౌడ్ పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతు, కూలీల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గౌతు లచ్చన్న సేవలు అపూర్వమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం కోసం అనేక కష్టాలు, జైలు జీవితం గడిపిన ఆయన నేటి తరానికి స్ఫూర్తిదాయకుడన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన ప్రజానాయకుడని ఆయన గుర్తు చేశారు. సర్దార్ గౌతు లచ్చన్న స్వాతంత్ర్యం సాధనలో చేసిన కృషికి గాను వారి జయంతిని ప్రభుత్వ కార్య క్రమంగా నిర్వహించడానికి ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలిపారు.సాధారణ కుటుం బం నుంచి వచ్చి ప్రజల కోసం అహ ర్నిశలు పోరాడిన లచ్చన్న నిజాయితీ, ధైర్యం, త్యాగం ప్రతి యువకుడికి ఆదర్శమని పేర్కొన్నారు.వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన ప్రజా నాయకుడని గుర్తుచేశారు. బాపట్ల ఆర్డీవో గ్లోరియ మాట్లాడుతూ గౌతు లచ్చన్న స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని,సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలోబౌడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, బీసీ సంక్షేమశాఖ అధికారి శివలీల, డీపీవో ప్రభాకర్,మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలకు అభినందనలు వెల్లువ

విశాలాంధ్ర-సంతమాగులూరు : పంద్రాగస్టు పురస్కరించుకొని విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు అవార్డులు, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించారు.అందులో భాగంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,ఎస్పీ తుషార్ డూడీ చేతులు మీదుగా సంతమాగులూరు మండలం పరిధిలోని వివిధ శాఖల అధికారులు సేవా పురస్కారాలు స్వీకరించారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి.సంతమాగులూరు మండలం ఎంపీడీవో జి.జ్యోతిర్మయి, డిప్యూటీ తహశీల్దార్ టీవీ రాఘవరావు,ఏపీఎం హనుమంతరావు, పీఆర్ ఏఈ కె.శ్రీనివాసరావు,పోలీసు స్టేషన్ నుంచి కానిస్టేబుల్ జి.బ్రహ్మయ్య,వీఓఏ ఎం.ప్రమీల,ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ బాబు అవార్డులు అందుకున్నారు.

- అతి వృత్తిష్ట అవార్డుకు హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు : సంతమాగులూరు సర్కిల్ ఆఫీసులో హెడ్ కానిస్టేబుల్‌గా పీవీ సుబ్బారావు విధులు నిర్వహిస్తున్నారు.పోలీసు శాఖలో ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం వారు అతి వృత్తిష్ట అవార్డుకు ఎంపిక చేశారు.స్వాతంత్ర్య దినోత్సవం రోజున మంత్రి రవికుమార్ చేతులు మీదుగా స్వీకరించారు.

- కామేపల్లి వాసులకు : కామేపల్లికి చెందిన ఎర్రగొండపాలెంలో ఐటీడీఏ ఏపీవో కందుకూరి నాగేశ్వరరావు, వై.పాలెం మండలం ఏపీవో ఎం.శైలజ ఇద్దరూ భార్యభర్తలు వలసలకు అడ్డుకట్ట వేస్తూ,ఎక్కువ మంది కూలీలకు ఉపాధి పనులు కల్పించడంలో వారు సఫలీకృతం అయ్యారు. ఉన్నతాధికారులు వీరి సేవలను గుర్తించి ఇరువురిని పంద్రాగస్టు సందర్భంగా ఉత్తమ అవార్డులతో ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా సొంతూ రిలో నాగేశ్వరరావు, శైలజ దంపతులకు అభినందనలు వెల్లువెత్తాయి.

జిల్లాలో తాళ్లూరు, ముండ్లమూరు మండలాలను కొనసాగించాలి

విశాలాంధ్ర-తాళ్లూరు: ప్రకాశం జిల్లాలోనే ముండ్లమూరు, తాళ్లూరు మండలాలను కొనసాగించాలని ఆయా మండలాల టిడిపి నాయకులు శనివారం దర్శి టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టి పాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌లను కోరారు. గత వైసీపి అనాలోచిత నిర్ణయాల వలన జిల్లాల విభజన ప్రహసనంగా మారిందని , జిల్లాను మూడు ముక్కలు చేసి విమర్శల పాలయిందని తెలిపారు. మరలా మార్కాపురం జిల్లా ఏర్పాటుతో అటువంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా తమ రెండు మండలాల ప్రజలు అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకుని అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకునే విధంగా గట్టిగా ప్రయత్నం చెయ్యాలని కోరారు. మార్కాపురం జిల్లా ఏర్పాటును స్వాగతిస్తున్నామని , అదే విధంగా గతంలో కందుకూరు రెవిన్యూ డివిజన్‌లో ఉండి బహుదూరమై ఇబ్బందులు పడిన విషయాలను గుర్తు చేసారు. ప్రస్తుతం ఒంగోలు డివిజ న్‌లో ఉన్న తమను అదే జిల్లాలో కొనసాగించాలని , మార్కాపురం అయితే మరలా చాలా వ్యయ, ప్రయాసలు ఉంటాయని గుర్తు చేసారు. దర్శి నియోజక వర్గంలో కనిగిరి రెవిన్యూ డివిజన్‌లో ఉన్న మండలాలను మార్కాపురం జిల్లాలో, ఒంగోలు రెవిన్యూ డివిజన్‌లో ఉన్న మండలాలు ప్రకాశం జిల్లాలో కలిపే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించి విన్నవించారు. పార్లమెంటరీ సంయుక్త కార్యదర్శి పిన్నక రమేష్ బాబు , మాజీ జెడ్పీటీసీ పరగాని పౌల్ తదితరులు పాల్గొన్నారు.